అసౌకర్యాల నడుమ గర్భాం పిహెచ్‌సి...!

- తుప్పలు, డొంకలు, బురదతో ప్రాంగణం

- రాత్రివేళ పాములు సంచారంతో భయాందోళన

విశాలాంధ్ర-మెరకముడిదాం : మెరక ముడిదాం మండలం గర్భాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అసౌకర్యాలతో కొనసాగు తుంది. ప్రాంగణం అంతా తుప్పలు, డొంకలు, జలమయంతో దర్శనం ఇస్తుంది. వైద్య ఆరోగ్య శాఖ అభివృద్ధికి కోట్లాది రూపాయిలు ప్రభుత్వం వెచ్చిస్తున్నా పిహెచ్‌సి అభివృద్ధి గురించి పట్టించుకునే నాదుడే కరువయ్యాడు. ప్రాంగణం అంతా చిందరవందరంగా ఉండటం తో రాత్రివేళల్లో పాములు సంచరించటం తో సిబ్బంది, రోగులు భయాందోళనకు గురవుతున్నారు. పిహెచ్‌సి అభివృద్ధి కోసం ఇటు పాలకవర్గం గాని అటు జిల్లా యంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో సమస్యలు రోజు రోజుకు అధికమవుతున్నాయి.అంతేకాకుండా ఐదు భవనాలు నిరూపయోగంగా దిష్టిబొమ్మలా దర్శనం ఇస్తున్నాయి. నిరూపయోగంగా వున్న భవనాలను ఉపయోగం లోకి తెచ్చిన పక్షంలో ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఈ పి హెచ్ సి పరిధిలో ఎనిమిది సచివాలయంలు వున్నాయి. రోజు అధిక సంఖ్యలో రోగులు హాజరు కావటం పరిపాటిగా మారింది. అందువలన అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కాబట్టి ఉన్నతాధికారులు స్పందించి పి హెచ్ సి అభివృద్ధిపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

మహారాజ్ అలక్ నారాయణ్ గజపతి రాజు 121వ జయంతిన రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-డెంకాడ: ఎం.వి.జీ.ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఏ) శనివారం మహారాజ్ అలక్ నారాయణ్ గజపతి రాజు 121వ జయంతి జరిగింది. ఎం.వి.జీ.ఆర్ డైరెక్టర్ పి.ఎస్. సీతారామరాజు, ఎం.వి.జీ.ఆర్ ప్రిన్సిపాల్ డా. ఆర్.రమేష్, వైస్ ప్రిన్సిపల్ డా. వై.యం.సి శేఖర్, డీన్స్, హెచ్.ఓడీలు, అధ్యాపకులు అలక్ నారాయణ్ గజపతి రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, సిబ్బంది ని ఉద్దేశించి డైరెక్టర్ మాట్లాడుతూ మహారాజ్ అలక్ నారాయణ్ గొప్పతనాన్ని స్మరించు కుంటూ ఆయన పవిత్ర జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డా. పీ.వీ.జీరాజు, విజయనగరం రాజా సాహెబ్, ఆధ్వర్యంలో మాన్సాస్ ట్రస్టును స్థాపించారని గుర్తుచేసుకున్నారు. అనంతరం కళాశాల ఆవరణలో ఎం.వీ.జీ.ఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్, న్యూ లైఫ్ బ్లడ్ సెంటర్ విజయనగరం సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభిం చారు. కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని 60 యూనిట్ల రక్తదానం చేసి విజయవంతం చేశారు. డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎస్. మోహన్ కుమార్, హెచ్.ఓ.డి.లు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్.షణ్ముఖరావు, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్లు, సిబ్బంది, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ద్రవ జీవామృతం, జిల్లేడు ద్రావణంపై అవగాహన

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో జమ్ముపేట, గిరిడ,వల్లాపురం గ్రామాల్లో వ్యవసాయ వరి పంటల పొలాలని కాంపాక్ట్ బ్లాక్లు జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఆనందరావు పరిశీలించారు. కాంపాక్ట్ బ్లాక్ లో ద్రవ జీవామృతం, జిల్లేడు ద్రావణం దాసపర్ని మొదలగు కాషాయాలు ద్రావణాల గురించి, గట్ల మీద మొక్కలు, అజోల్లా కోసం రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ రైతులు, వీఎఏ లు పాల్గొన్నారు.

భూమి మీద నడిస్తే ప్రజా సమస్యలు తెలుస్తాయి...

మాజీ మంత్రి పడాల అరుణ



విశాలాంధ్ర-గజపతినగరం: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గాలిలో కాకుండా భూమి మీద నడిస్తే ప్రజా సమస్యలు తెలుస్తాయని మాజీ మంత్రి పడాల అరుణ ఎద్దేవా చేశారు. గజపతినగరంలో మాజీ మంత్రి, జనసేన నాయకురాలు పడాల అరుణ శనివారం తన నివాస సముదాయంలో విలేకరులతో మాట్లాడుతూ గిరిజన యూనివర్సిటీ శంకుస్థాపనకు వచ్చిన ముఖ్యమంత్రి ప్రజా సమస్యలు వినే తీరికలేకుండా పోయిందన్నారు. అలాగే అయ్యా ముఖ్యమంత్రి వర్యా... విద్యార్థులను ఇబ్బందులు పెట్టి జనసమీకరణ చేసి ప్రోగ్రాం చేసు కోవడమే సిగ్గు చేటన్నారు. మీ పరిపాలన చూసి ప్రజలు విసుగుచెంది త్వరలో ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో విజయనగరం జనసేన పార్టీ నాయ కులు ఆదాడ మోహన్‌రావు గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు(జగన్) జనసైనికులు శరత్ త్రివేది సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు వేణు గోపాలనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం అలజంగి గ్రామం లో సర్పంచ్ రేజేటి బద్రమ్మ,బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి క్వీన్స్ ఎన్‌ఆర్‌ఐ ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమంను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు శంబంగి వేణు గోపాల నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేణు గోపాల నాయుడు మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అడ్వకేట్ రుంకాన ప్రసాద్,జగన్నాథపురం గ్రామ సర్పంచ్ బొద్దల సత్యనారాయణ, గ్రామ నాయకులు మరియు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఔత్సాహిక వ్యాపారస్థులకు ఆర్టీసీ శుభవార్త

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శనివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రజా రవాణా అధికారి కార్యాలయం వద్ద బొబ్బిలి, కొత్తవలస బస్సు స్టేషన్‌లో గల ఖాళీ స్థలాలను దీర్ఘకాలిక ప్రాతిపదికన 15 సం. రాల లీజుకు ఇచ్చుటకు ప్రకటన వెలువడినది. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రజారవాణా అధికారి వారి కార్యాలయంలో జరిగిన వ్యాపా రస్థుల మీటింగులో వివరించినారు. ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ సమావేశంలో విజయనగరం జిల్లా ప్రజారవాణా అధికారి . సి.హెచ్. అప్పలనారాయణ, డిపో మేనేజరు జే. శ్రీనివాసరావు, డి.ఈ. శ్రీనివాసరావు, వ్యాపారస్థులు పాల్గొన్నారు.

వైసీపీ నాయకుని భౌతికకాయనికి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం : తెర్లాం మండలం లోచర్ల గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు మంత్రాపు జగన్నాథం సోదరుడు మంత్రాపు తమ్మినాయుడు అనారోగ్యంతో అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు లోచర్ల గ్రామానికి చేరుకొని తమ్మినాయుడు భౌతికకాయనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

29న అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజ నీరింగ్ కాలేజీ మరియు ఏపీఎస్ఎస్‌డీసీ విజయనగరం వారితో కలిసి సంయుక్తంగా కాలేజీ లో 29.08.2023 తేదీ అనగా మంగళవారం ఉదయం మెగా జాబ్ మేళా నిర్వహించబడును. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువ జయప్రసాద్ మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో ఐ.టి, మ్యానుఫ్యాక్చరింగ్, ఫార్మా, బ్యాంకింగ్, ఆటోమొబైల్ తదితర రంగా లకు సంబంధించి టెక్ మహేంద్ర, వైఎస్‌కె ఇన్ఫోటెక్ పీవీట్ లిమిటెడ్, ఐసీఐసీఐ బ్యాంక్, హెటిరో డ్రగ్స్, జయభేరి ఆటోమోటివ్ పీవీట్. లిమిటెడ్, సైనస్టిక్స్ లాబ్స్ అల్ట్రాటెక్ సిమ్మెంట్ లిమిటెడ్, వరుణ్ మోటార్స్ వంటి వివిధ 16 కంపెనీలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. కావున చీపురు పల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల, నెల్లిమర్ల, విజయనగరం, రాజాం, లావేరు తదితర పరిసర ప్రాంతాల్లో ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐ.టి.ఐ, డిప్లొమా, బి.టెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ తదితర కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో వైస్.ప్రిన్సిపాల్ బి. వెంకటరమణ,ఏ.ఓ జి.అనిల్ కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.పూర్తి వివరాలకు 6300495265, 8886287495 ఈ నెంబర్లలో సంప్రదించగలరు.

ప్రధాన రహదారి పునరుద్ధరణకై అధికారులపై వత్తిడి తేవాలి

28న విశాఖ జీవిఎంసీ కార్యాలయం వద్ద ధర్నా

గిరిజన సంఘం పిలుపు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: నిత్యం రాకపోకలు సాగించే ప్రధాని రహదారి నిర్మాణాన్ని పునరుద్ధ రించాలని ఈ నెల 28న విశాఖ జీవీఎంసీ కార్యాలయం ఎదుట నిర్వహించ నున్న ధర్నా కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని గిరిజన సంఘం నేతలు, పలు గ్రామాల ప్రజలు శనివారం కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవీఎంసీ రహదారిలో మధుపాడ, మునిడిపల్లి, చినకండెపల్లి, విశ్వనాధపురం, భీమవరం, కృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలు నిత్యం విజయనగరం, ఎస్.కోటలకు రాకపోకలు సాగించేదానికి ప్రదానమైన రహదారి ఇదని గుర్తు చేశారు. సుమారు 9కిలోమీటర్లు ఉన్న ఈ రహదారిని జి.వి.ఎమ్.సి సుమారు 20 సంవత్సరాల క్రిందట తారురోడ్డు నిర్మించిందని తెలిపారు. నాటి నుండి నేటివరకు ఎలాంటి మరమ్మతులు చేయనందున పూర్తిగా ధ్వంసమైంది. ప్రజలు, గిరిజనులు, విద్యార్థులు విద్య, వైద్యం, మార్కెట్ తదితర అన్ని అవసరాలకి వెళ్ళేందుకు ఈ రోడ్డే ఆధారం. సుమారు 5 కిలోమీటర్లు రోడ్డు పూర్తిగా పాడై వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉందన్నారు. ఈ విషయమై అనేకసార్లు జీవీఎంసీ అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని ఆయా గ్రామాల ప్రజలు, గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక గ్రేటర్ విశాఖ నగర కార్పొరేషన్ వారు త్రాగునీటి కొరకు తాటిపూడి ప్రాజెక్ట్ నుండి సుమారు 50సం.ల నుండి త్రాగునీరు తీసుకొని వెళుతున్నారని, తాగునీటి పేరుతో తీసుకు వెళ్లిన నీటిని 9 ప్రైవేటు కంపెనీలు, సంస్థలకు సుమారు 26 కోట్ల రూపాయలకు ప్రతి సంవత్సరం అమ్ముకొని ఆదాయం పొందుతుందని సమాచార చట్టం ద్వారా తెలిసిందన్నారు. అంటే వందల కోట్లకు నీటిని అమ్ముకొని ఆదాయం పొందుతున్నా.. జివిఎంసి రెండు కోట్ల రూపాయలు ఈ రోడ్డు పునరుద్ధరణ కు ఖర్చు చేయకపోవటం దుర్మార్గం అని మండిపడ్డారు. ప్రజలు రాకపోకలు సాగించే ఈ రోడ్డు పునరుద్ధరించే విధంగా అధికారులపై వత్తిడి తెచ్చేందుకు ఈనెల 28 న (సోమవారం) విశాఖలో గల విశాఖనగర కార్పోరేషన్ కార్యలయం వద్ద జరుగు నిరశన ధర్నాలో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలి

వైసీపీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ కనకారావు

విశాలాంధ్ర-భోగాపురం : ప్రజలను రెచ్చగొడుతూ ప్రసంగాలు చేస్తున్న టి డి పి నాయకులపై చర్యలు తీసుకోవాలని వైసీపీ సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ బాకీ వెంకట కనకారావు అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు అలాగే ఎవరైనా రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే వారి పై చర్యలు తీసుకోవాలని భోగాపురం పోలీస్ స్టేషన్లో మండల సోషల్ మీడియా ప్రతినిధులతో కలిసి టీడీపీ నేతలపై ఫిర్యాదు చేశారు. టీడీపీ అగ్రనేతలు ప్రజలను రెచ్చగొడుతూ ప్రసంగాలు ఇస్తున్నారని కట్టడి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంశీ రెడ్డి, సూర్యనారాయణ, గోవింద్, సూరిబాబు, అప్పన్న పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ గృహవసతి కల్పించాలన్నదే సీఎం ధ్యేయం

నగర మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజా సంక్షేమ పథకాలతో పాటు, ప్రతి ఒక్కరికీ గృహ వసతి కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని నగర మేయర్ విజయలక్ష్మి పునరుద్ఘాటించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు రిజిస్టర్ డాక్యుమెంట్లను అందజేశారు. అనివార్య కారణాల వల్ల కొంతమంది లబ్ధిదారులకు డాక్యుమెంట్లను అందించలేక పోవడంతో శనివారం 243 మందికి నగరపాలక సంస్థ కార్యాలయంలో డాక్యుమెంట్లను అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పేదవారి ఇంటికలను నిజం చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలను అందజేస్తున్న విషయం తెలిసిందే అన్నారు. లబ్ధిదారులకు గృహాలు అందజేయడంలో గత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, సదుపాయాలు కల్పించకుండా లబ్ధిదారులను అయోమయంలో ముంచారని అన్నారు. సమగ్ర వివరాలను సమీక్షించిన అనంతరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు నివాసియోగ్యమైన గృహాలను అందించే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ఈ విషయంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి స్థానికంగా ప్రత్యేక శ్రద్ధ కనపరచి లబ్ధిదారులకు అనువుగా ఉండే విధంగా అన్ని సౌకర్యాలను మెరుగుపరిచారని చెప్పారు. శ్రావణమాసం నేపథ్యంలో లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకొని సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు.కార్పొరేటర్ బండారు ఆనందరావు మాట్లాడుతూ ఇల్లు లేని పేదవారికి వైసీపీ ప్రభుత్వం గుంకలం, సారిక, సారిపల్లి, సోనియా నగర్ ,కొండ కరకాం లలో ఇళ్లపట్టాలను అందజేస్తుందని అన్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని చెప్పారు. అలాగే టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు తక్షణమే గృహప్రవేశాలు చేసుకొని సొంతింటి వారు అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయ యాదవ్,ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు అల్లు

కుమరాం దళితులకు హౌసింగ్ కాలనీ కట్టించరూ..!

రుణాలిచ్చినా ఇల్లు కట్టుకోలేమంటున్న నిరుపేద దళితులు

విశాలాంధ్ర-జామి: వారంతా నిరుపేద దళితులు.. వారికి కుమరాం గ్రామంలో 1988లో నాటి ఎన్‌టిఆర్ సర్కార్ కాలనీలను నిర్మించి ఇచ్చింది. ప్రస్తుతం అవన్నీ పూర్తిగా శిధిలమయ్యాయి. నివాసానికి పనికిరాని విదంగా తయ్యారయ్యాయి. దీంతో ఇదే స్థలంలో చిన్న చిన్న రేకులతో షెడ్లు వేసుకుని దళితులు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. అయితే ఈ నివాసాలు కూడా ప్రస్తుతం అధ్వానంగా మారాయి. దీంతో గడప గడపకూ కార్యక్రమానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్యకు దళితులంతా కలిసి తమ గోడు వినిపించు కున్నారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లు ఉండాలనే ఆశయంతో ఇంటి రుణా లను మంజూరు చేస్తోంది. ఈవిదంగా రుణాలు కావాలంటే జగనన్న ఇంటి రుణం మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన నగదుతో తాము ఇల్లు కట్టుకోలేమని, తమకు పూర్తిగా గతంలో మాదిరిగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. దీనిపై ప్రభుత్వ పెద్దలదృష్టికి తీసుకువెళ్ళి ప్రయత్నిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

దూరవిద్యా విధానం ద్వారా పది,ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-పార్వతీపురం: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా (దూరవిద్యా విధానం) పది, ఇంటర్ కోర్సుల ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జిల్లా కో ఆర్డనేటర్ సీహెచ్. శ్రీనివాసరావు పేర్కొన్నారు.శుక్రవారం గిరిమిత్ర భవనంలో అడ్మిషన్లకు సంబంధించిన బ్రోచరును విడుదల చేసారు. పదవ తరగతికి 14 సంవత్సరాలు నిండిన అందరూ అర్హులేనని, చదువు మధ్యలో మానివేసిన, పదవ తరగతి ఫెయిల్ అయి 14 సంవత్సరాలు నిండిన వారు అడ్మిషను పొందవచ్చునని, ఇంటర్మీడిట్ అడ్మిషనుకు 15 సంవత్సరాలు నుండి పదవ తరగతి పూర్తయిన వారందరూ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం ఉందని, ఇంటర్మీడియట్ మానివేసిన, ఫెయిల్ అయిన వారుఈ అవకాశాన్ని ఉపయెగించుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు, పలు వృత్తి, వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘ సభ్యులకు మరియు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇదొక సదవకాశం అని తెలిపారు. సెలవు దినాలలో మాత్రమే తరగతులు నిర్వహించబడునని తెలిపారు. గత ఏడాది 10వ తరగతి 750 మంది, ఇంటర్మీడియట్ 438 మంది చేరినట్లు తెలిపారు.పూర్తి వివరాలకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

ఎంఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలం యర్రసామంతవలస గ్రామ పంచాయతీ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జెమ్స్ ఆసుపత్రి రాగోలు, శ్రీకాకుళం వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించబడినది. ఈ శిబిరంలో కార్డియాలజిస్టు డాక్టర్, జనరల్ మెడిసిన్ డాక్టర్, ఆర్థోపెడిక్ డాక్టర్, ఆఫ్తాలజిస్టు డాక్టర్, ఈ ఎన్ టి డాక్టర్ లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పరిసర గ్రామాల ప్రజలు సుమారుగా 300మంది ఉచితంగా వైద్యం చేయించుకున్నారు. వారికి మందులు కూడా ఉచితంగా ఇచ్చియున్నారు. ఈ శిబిరంలో సుమారుగా 56 మందికి ఆపరేషన్లు నిమిత్తం గుర్తించి ఆసుపత్రి కి బస్ పై తీసుకుపోయి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేసి పంపిస్తామని మాట ఇచ్చి యున్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మరడ.శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి పుష్పనాధం,ఈ గ్రామ సర్పంచ్ శ్రీమతి సీదరపు.గంగమ్మ, వారి భర్త నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల సింహగర్జన సభను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పాలకొండ: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ మండలం బాసూరు గ్రామంలో అగ్రిగోల్డ్ బాధితుల సింహగర్జన సభను జయప్రదం చేయాలని, బాధిత సంఘ నాయకులు బేహరా బంగారి ఆద్వర్యం లో కరపత్రం పంచి ప్రచారం నిర్వహించారు. ఆగస్టు 5వ తేదీన స్థానిక ఖాతాదారుల వత్తిడితో గుండె పోటుతో ఆకాలమరణం చెందిన బెహరా వెంకటి కుటుంబాన్ని బంగారి పరామర్శించారు. ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం గ్రామంలో అగ్రిగోల్డ్ బాధితులతో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ఈ.వి.నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని అందుకే ఇలాంటి మరణాలు జరుగుతున్నాయని బాధితులు ధైర్యంగా కలిసికట్టుగా ఉద్యమించాలని చలో విజయవాడ కరపత్రం ఇచ్చి పిలుపునిచ్చారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 15వ తేదీన విజయవాడలో నిర్వహించనున్న సింహగర్జన మహా సభకు బాధితులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వానికి ఇంకా 6నెలలు మాత్రమే ఉన్నదని ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకొని బాధితులకు పూర్తి న్యాయం జరపకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పట్టించడానికి ఈ రాష్ట్రంలో 40 లక్షల అగ్రిగోల్డ్ బాధిత కుటుంబ ఓటర్లు ఎదురుచూస్తున్నారని, నేటి ప్రభుత్వం బాధితుల పక్షాన నిలబడుతుందో అగ్రిగోల్డ్ యాజమాన్యం పక్కన నిలుస్తుందో తేల్చుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యంజిల్లా అగ్రిగోల్డ్ బాధిత సంఘ అధ్యక్షులు జి. శ్రీనివాసరావు, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి పైడి గోవిందరావు, బాధిత సంఘ నాయకులు సోమశేఖరరావు, శ్రీను,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో 24 గొర్రెలు మృతి

లక్ష రూపాయల వరకు నష్టం

కుక్కలను తరిమికొట్టాలంటూ గ్రామస్తుల విజ్ఞప్తి

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : కుక్కల దాడి చేయడం వలన గొర్రెలు మృతి చెందాయని గొర్రెల యజమాని పి.రాము తెలిపారు. వివరాల్లోకి వెళ్తే సాలూరు పట్టణం గుమ్మడాం గ్రామం, స్థానిక వై టి సి వద్ద గొర్రెల సాల ఉంది.అ సాలలో ఉన్న గొర్రెలపై మధ్యాహ్నం కుక్కల దాడి చేసి 24 గొర్రెలను చంపేసాయి అని యజమాని పి.రాము %o/శీ% పారయ్య ఆవేదన వ్యక్తం చేశారు.సుమారు వాటి విలువ లక్ష రూపాయల వరకు నష్టం జరిగిందని తెలిపారు. ఇప్పుడు మేకలపై దాడి చేసినవి రేపు మనుషులపై దాడి చేస్తాయి.కాబట్టి మున్సిపాలిటీ వారు చొరవ తీసుకొని ప్రతి వీధిలో ఉన్న కుక్కలను ఉండకుండా చూసుకొని బాధ్యత వారికి ఉందని అన్నారు.లేకపోతే ఇలాంటి నష్టాలు ఎన్నో జరుగుతాయి అని సూచించారు. కావున ప్రభుత్వం,అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు.

ఓటర్ సర్వే వేగవంతం చేయాలి

ఐటిడిఎ పీవో కల్పనకుమారి

విశాలాంధ్ర-సీతంపేట: ఇంటింటికి చేపడుతున్న ఓటరు సర్వేను వేగవంతం చేస్తామని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. శనివారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం ఓటర్ సర్వే చేపతున్నామని అన్నారు. మరణించిన వారి ఓట్లను తొలగించేటప్పుడు నిబంధనలు పాటిస్తున్నామని అన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు కోసం వచ్చిన వాటిని వెంటనే నమోదు చేయాలని అన్నారు. బి ఎల్ ఓ లు ఓటర్ సర్వే వేగవంతం చేసేలా ఆదేశాలు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ మండలాల తహశీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది, పార్వతీపురం సిపిఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు, సిపిఎం పార్టీ నాయకులు జీలకర్ర సుందరమ్మ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మెలియాపుట్టి లో ఐటిడిఏ ను ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-సీతంపేట: సిక్కోలు జిల్లా పై ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని.. వాబ యోగి ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలిపారు. శనివారం ఐటిడిఏ అడవితల్లి ముఖద్వారం వద్ద నమస్యలు పరిష్కరించాలని విభజన జరిగి నేటికీ రెండు ఏళ్ళ పూర్తయినప్పటికీ కూడా సిక్కోళ్ళలో ఐటీడీఏ నిర్మించకపోవడం ఆదివాసీల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎంత ఉందో తేటతెల్లమౌతుందన్నారు. నిన్న జరిగిన సాలూరు బహిరంగ సభలో సీఎం జగన్మోహన్ రెడ్డి మెలియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ప్రకటిస్తారని చాలా ఆశగా చూసాం. ఏ టువంటి ప్రకటన చేయకపోవడం వల్ల శ్రీకాకుళం జిల్లాలో ఆదివాసి ప్రజలంతా నిరాశ చెందారు. ఇప్పటికైనా జిల్లాలో ఉన్న మంత్రులు గాని, శాసనసభ్యులుగాని కలగజేసుకొని మెళయపుట్టి కేంద్రంగా ఐటీడీఏ స్థాపితం కోసం కృషి చేయాలని కోరుతూ, సీతంపేట ఐటిడిఏ కార్యాలయం ముందు ఆదివాసి సంక్షేమ పరిషత్ తరపున నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్తు జిల్లా ప్రధాన కార్యదర్శి బైలాపురం సింహాచలం, జిల్లా అధ్యక్షులు గురడి అప్పన్న, కొత్తూరు కిరణ్, పెద్దింటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర టిడ్కో ఛైర్మన్

విశాలాంధ్ర-పార్వతీపురం: ఏపి.టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ శుక్రవారం నాడు గిరిజన విశ్వవిద్యాలయం శంకు స్థాపన కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కు పుష్పగుచ్ఛము అందజేసారు. కేంద్రవిద్యా శాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు సీఎం జగన్ పరిచయాన్ని చేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి వితరణ

విశాలాంధ్ర-సాలూరు రూరల్: మండలం లో శివరాంపురం గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రిని ఆకాంక్ష చిల్డ్రన్ ఫౌండేషన్ వారు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా మండల వైస్ ఎంపిపి రెడ్డి సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాంక్ష చిల్డ్రన్ ఫౌండేషన్ వారు విద్యార్థు లకు పెన్సిల్ బాక్స్,ప్లాంక్స్, వాటర్ బాటిల్స్ అందించడం ఆనందదాయక మన్నారు. స్వచ్ఛందంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ డైరెక్టర్ సురకాసి రవితేజ సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ విద్యార్థులంతా కష్టపడి కాకుండా ఎంతో ఇష్టపడి చదివినప్పుడే లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు.విద్యార్థులకు ఉన్నతమైన విద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమన్నారు. విద్యార్థుల సంక్షేమానికై రాష్ట్రం అనేక పథకాలను రూపొందించిందన్నారు. ఆకాంక్ష చిల్డ్రన్ ఫౌండేషన్ వారు భవిష్యత్ లో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జరజాపు మోహన్, వైస్‌సర్పంచ్ శంకర్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఉమా మహేశ్వరరావు, ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం పమీలారాణి, ఉపాధ్యాయ సిబ్బందితో పాటు సంస్థ ప్రతినిధులైన గంటా కృష్ణ,మన్నే సౌభాగ్యలక్ష్మి,పప్పల పవన్ కళ్యాణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపి టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ కు మహిళల ఘన సత్కారం

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ కు శనివారం స్థానిక బెలగాంలో గల సత్య టైలరింగ్ శిక్షణా కేంద్రం మహిళలు, స్థానిక నాయకులు సాదర స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. శిక్షణా కేంద్రంలో 50 రోజులుగా శిక్షణ పొందిన సుమారు 55 మంది మహిళలతో మాట్లాడి వారి అనుభవాలను తెలుసుకున్నారు. అనంతరం టిడ్కో గృహ సముదాయాలలో గృహాలు పొంది ఆసక్తి కనబరచిన మహిళలకు టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి ఆర్థికంగా మెరుగుపడేందుకు ఈ శిక్షణ కార్యక్రమం మహిళలకు ఉపయోగమని, శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ లు అందజేశారు. వీరికి విశాఖపట్నంలో అప్పారెల్ పార్క్ లో రెడీ మేడ్ గార్మెంట్స్ తయారీదారులతో ఒప్పందం చేయుట జరుగుతుందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళా అభ్యుదయ ప్రభుత్వమని అన్ని విధాలుగా మహిళలకు అండగా ఉంటుందని మహిళలు సమాజంలో గౌరవంగా జీవించేందుకు, స్వతహాగా జీవనోపాధి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లయితే వారందరికీ ప్రభుత్వం తరుపున సహకరించేందుకు ఆసరా, చేయూత ముఖ్యంగా టైలరింగ్ వృత్తి చేసుకునే వారికి చేదోడు కార్యక్రమం ద్వారా పదివేలు ఆర్థిక సహాయంతో పాటు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పార్వతీపురంలో నిర్మిస్తున్న టిసిడిఓ గృహాలు అందించిన వెంటనే అక్కడ మహిళలకు ఉపయోగపడే పలు కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ చక్కటి ప్రదేశాన్ని కూడా అందిస్తామని తెలిపారు.

అనంతరం మదర్ థెరీసా జయంతి వేడుకలలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 1950వ సం.లో థెరీసా మిషనరీస్ ఆఫ్ చారిటీ స్థాపించటానికి ముఖ్య కారణం ఆకలితో బాధపడేవారు, బట్టలు లేనివారు, ఇల్లు లేనివారు, వికలాంగులకు, కళ్ళు లేనివారికి, కుష్టు రోగంతో బాధపడేవారికి, తమను వద్దనుకున్న వారికి, ప్రేమించబడని వారికి, సమాజం పట్టించుకోని వారికి, సమాజానికి భారంగా మారిన వారికి సహకారం అందించేవారన్నారు. విశేష సేవలందించిన మదర్ థెరిస్సాకు 1962లో పద్మశ్రీ 1969లో జవహర్ లాల్ నెహ్రూ, 1979లో నోబెల్ పీస్ ప్రైజ్ 1980లో భారతరత్న అవార్డు రావడం ఆమె యొక్క గొప్పతనానికి నిదర్శనమని కీర్తించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం టిడ్కో సిఎల్టిసి మునిసిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్లిన వేపాడ నాయకులు

విశాలాంధ్ర-వేపాడ: జిల్లాలోని మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో నూతనంగా ఏర్పాటు కానున్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం శంఖుస్థాపనకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రసాద్, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డికి శంకుస్థాపన కార్యక్రమానికి శుక్రవారం వేపాడ మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడుతో పాటు వేపాడ మండల నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారని అందువల్లనే నేడు జిల్లాకు చెందిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కృషితో గిరిజన యూనివర్సిటీ మంజూరు చేసి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన వెంట వైసీపీ అడపా, ఈశ్వరరావు, సోంపురం ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ, మండల జేఏసీ కన్వీనర్ బొజంకి శ్రీను, మండల యువజన అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను, సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు, వైసీపీ నాయకులు గణపతి తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-గుర్ల: రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చం నాయుడు మరియు ఎవరైనా రెచ్చగొట్టే చేసే వారి మీద తగు చర్యలు తీసుకోవాలని విజయనగరం జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కెల్ల సురేష్, గుర్ల మండల సోషల్ మీడియా కన్వీనర్ మంత్రి పైడి నాయుడు తదితర సోషల్ మీడియా కో - కన్వీనర్లు మీసాల సంతోష్, చీపురుపల్లి నియోజకవర్గ కో కన్వీనర్ శేశపు ప్రకాష్ , గుర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్వమాత మథర్ థెరిసా జయంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విశ్వమాత మథర్ థెరిసా జయంతి సందర్భంగా శనివారం శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ ప్రధానకార్యదర్శి కోట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న వాకర్స్ నడక మైదానంలో మథర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి క్లబ్ సభ్యులంతా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాష్టారు మాట్లాడుతూ ప్రేమకు, సేవకు ప్రతిరూపమైన విశ్వమాత మథర్ థెరిసా ప్రపంచానికి ఆదర్శమని, విశ్వం ఉన్నంతవరకు మానవతావాదులు అందరూ పూజించే దేవత మదర్ థెరీసా అని అమ్మ చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో కోశాధికారి జి.గోవిందరావు, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు, వాకర్స్ క్లబ్ పెద్దలు పైడయ్య, వల్లూరి శ్రీనివాసరావు, తాడ్డి ఆదినారాయణ,ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు, కోట్ల ఈశ్వరరావు, ఐ.వి. ప్రసాదరావు, జనార్ధన్ మాష్టారు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి



విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని మూలబొడ్డవర పంచాయతీ పరిధిలో గల లచ్చన్నదొరపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ల శ్రీకోదండరాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు నేతృత్వంలో వేదపండితులు మాజీ ఎమ్మెల్యేను మంత్రోచ్చా రణలతో ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి వెంట ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల పార్టీ అధ్యక్షులు జీ.ఎస్. నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదారి సూరి అప్పారావు, కాంద్రేగుల సంతోష్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

రెండు బోర్లును ప్రారంభించిన సర్పంచ్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-జామి: గ్రామాల లో తాగునీటి సమస్యలు లేకుండా చేయడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని మండలంలోని చింతాడ గ్రామ సర్పంచ్ అప్పాన సుబ్రహ్మణ్యం తెలిపారు. మండల పరిషత్ నిధులతో చింతాడ గ్రామానికి రెండు బోర్లు మంజూరు కాగా వాటిని శనివారం ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని నాయీ బ్రాహ్మణ వీదిలో ఒకటి, శ్రీముత్యాలమ్మ దేవాలయం వద్ద ఒఒక బోరును ఏర్పాటు చేసామన్నారు. మంచినీటి సమస్య పరిష్కారం కావడంతో స్థానికులంతా సంతోషం వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసరి ముత్యాలు, విశాఖ డెయిరీ సెక్రటరీ జి.సత్యనారాయణ, గ్రామ పెద్దలు ఎ. మల్లునాయుడు,జె.ఈశ్వరరావు, ఎయిమ్ మండల కన్వీనర్ కాటపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శనివారం మదర్ తెరిసా 113 వ జయంతి, మరియు మదర్ తెరిసా సేవాసంఘం అండ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆర్గనైజేషన్ 6వ వార్షికోత్సవం అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న ఎం.పి.పి.ఎలిమెంటరీ పాఠశాల లో సుమారు యాభై మంది విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్ లు, చాక్లెట్లు, బిస్కెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో పత్రికా రంగంలో సేవలు చేసిన ఆరుగురు పత్రికా విలేకరులకు మదర్ తెరిసా సేవా సంఘం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం సేవా సంఘం అధ్యక్షులు త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు త్యాడ వేణుగోపాలం, మరియు సంఘ సభ్యులు నూతన్, శ్రీనివాస్, శ్రావణి సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం దేవుడిచ్చిన వరం...

నేత్రదానం చేయండి... మరొకరికి చూపు కలిగించండి

ప్రారంభమైన జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

విశాలాంధ్ర-పార్వతీపురం: శరీరంలో ఏఅవయవానికి భాధ కలిగించిన ఆబాధను కళ్లే వ్యక్త పరుస్తూ వుంటుంది. " సర్వేంద్రియానాం నయనం ప్రధానం " అనే సూక్తి అందరికీ తెలిసిందే. ప్రపంచంలో ప్రకృతి అందాలను కల్లున్న ప్రతీ ఒక్కరూ చూసి ఆరాధించి మధురానుభూతి పొందుతుం టారు. ఆకళ్లే కనిపించక పోతే జీవితం అంధకార మవుతుంది. ప్రఖ్యాత రచయిత హెలెన్ కెల్లర్ మాటల్లో చెప్పాలంటే "నాకు దేవుడు మూడు రోజులు కంటి చూపును ప్రసాదిస్తే చాలు మీరు ఎవరు జీవితంలో చూడలేనివి నేను మూడు రోజులలో చూస్తానని అన్నారు. "ఐస్ ఆర్ విండోస్ ఆఫ్ ద సోల్"... కళ్ళు తెరిస్తే ప్రపంచం మన ముందుం టుంది, ఆకళ్ళే మూసుకుంటే అంతాఅంధకారమే. మన జీవితంలో అంధకారానికి చోటివ్వకుండా వుండాలంటే కంటి విషయం లో అత్యంత శ్రద్ధ పెట్టాలి. అంధుల్లో కూడా చదరంగం ఆట ఆడే మేధావులు,గొప్పకవులు, రచయితలు, గాయకులు, వాద్యకారులు, కళాకారులు,అపరమేధావులు ఇలా చెప్పుకుపోతే ఎందరో వున్నారు. మనం వారి నైపుణ్యం మెచ్చుకోవడం, నాలుగు సానుభూతి వ్యాక్యాలు పలకడం తప్ప అంధులు కోసం చేస్తున్నదేమిటి అని ఒక్కసారి ఆత్మ పరీశీలన చేసుకుంటే చాలా మందికి అసంతృప్తే మిగులుతుంది. అంధులకు మనం చూపాల్సింది సానుభూతి కాదు. అందమైన ప్రపంచం లోని రంగులు, కలాఖండాలు, ఇతరత్రా వింతలు, విడ్డురాలు, ప్రకృతి అందాలను తిలకించే అపూర్వ అవకాశాన్ని కల్పించాలి. ప్రతీఒక్కరూ మరణానంతరం నేత్రాలను దానంచేస్తే ఎంతో మందికి కంటి చూపును ప్రసాదించే భాగ్యం కలుగుతుంది. దీనిద్వారా 80శాతంఅంధత్వం నివారించవచ్చును. మరియు చికిత్సకు వీలు కల్పిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్ల మంది అంధులు వున్నారు.ప్రతీ 5 సెకండ్లుకి ఒక వ్యక్తి అంధుడు అవుతున్నాడు.వీరిలో 7.1శాతం మంది " కార్నియా స్కార్స్" (నల్లని గుడ్డు పై తెల్లనిమచ్చ) తో కంటి చూపును కోల్పోతున్నారు. అటువంటి వారికి "కార్నియా గ్రాఫ్టింగ్" (నల్లనిగుడ్డు మార్పిడి) చేసి నట్లయితే ఎందరో అంధులకు తిరిగికంటి చూపును ప్రసాదించే అవకాశం ఉంది. అటువంటి గుడ్డుమార్పిడి కోసం నేత్రాలను స్వీకరించడానికి దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వరకు ఈనేత్రదాన పక్షోత్సావాలు నిర్వహిస్తున్నారు. నేత్రదానం అనే ప్రక్రియ దాతచనిపోయిన తరువాత మాత్రమే జరుగుతుంది. చనిపోయిన వ్యక్తి కంటిలో వున్న నల్లటి పొరను మాత్రమే ఉపయోగిస్తారు. ఈనల్లటి పొరను అంధుల కళ్ళకు ఉపయోగించడం ఆధునిక వైద్య శాస్త్రం అందించిన ఒక అద్భుతవరం. ఒక్కధాత ఇచ్చిన రెండు కళ్ళతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే భాగ్యం కలుగుతుంది. మానవుడు చనిపోయిన అరు గంటలు లోపే నేత్రాలను స్వీకరించి అంధుడు అయిన వ్యక్తికి ఇరవై నాలుగు గంటలు లోపే అమర్చితే నేత్రదానం ఆశించిన ప్రయోజనం కలుగుతుంది.కావున ప్రతీఒక్కరూ మరణానంతరం నేత్రాలను దానంచేసి అంధులకు చూపును ప్రసాదించే భాగ్యం పొందాలని జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు..ఈ సందర్భంగా అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయనతెలిపారు.

అందులకు చూపును ప్రసాదించు భాగ్యం పొందాలి

పార్వతీపురం మన్యం జిల్లాలో అన్ని ప్రాధమిక ఆరోగ్య కేంద్రంల పరిధి లో అవగాహన సదస్సులు నిర్వహించి నేత్ర దానంపై అపోహలు తొలగించి మరణానంతరం నేత్రాలు దానం చేసి ఇద్దరు అందులకు చూపును ప్రసాదించు భాగ్యం పొందాలని సూచించారు.

- దా బి.జగన్నాధరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

జిల్లా వ్యాప్తంగా కంటి వైద్య శిబిరాలు

పార్వతీపురం మన్యం జిల్లా జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించి నేత్ర దానం చేయుటకు కృషి చేస్తామని తెలిపారు. నేత్ర దానం ఆవశ్యకతను తెలియజేసి నేత్రదానంపై చైతన్యం ప్రజల్లో కలిపిస్తున్నట్లు తెలిపారు.

-డా.సుకుమార్ బాబు, జిల్లాఅంధత్వ నివారణ అధికారి

నేత్రదానంపై అవగాహన అవసరం



కురుపాం (పార్వతీపురం) జాతీయ నేత్ర దాన పక్షోత్సవాలు దేశమంతా ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వరకు నిర్వహిస్తు న్నారన్నారు. దేశములో ఎన్నో లక్షలమంది పూర్తి అందత్వ ంతో బాధపడుచున్నారని తెలిపారు. కానీ ప్రతీ సంవత్సరం 50వేల మంది కార్నియాలు నేత్రదానం ద్వారా లభిస్తున్నట్లు తెలిపారు. కావున నేత్రదానంపై అవగాహన కోసం ఈకార్యక్రమం నిర్వహించి ఎక్కువ మంది నేత్ర దానం చేస్తే ఎక్కువ మందికి కంటి చూపును తెప్పించడానికి అవకాశం ఉందన్నారు. నేత్ర దానం మనిషి మరణించిన తరువాతనే నిర్వహిస్తారని తెలిపారు.

-డా. జీరు నగేష్ రెడ్డి,
జిల్లా కంటివెలుగు సెల్ నేత్రవైద్యఅధికారి,

వైభవంగా శ్రీకోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ

- ప్రత్యేక పూజలకు హాజరైన ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ రఘురాజు
- భక్తులకు భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, మూల బొడ్డవర పంచాయతీ లచ్చన్నదొరపాలెం గ్రామంలో టీటీడీ నుంచి మంజూరైన రూ.10లక్షల ప్రత్యేక నిధుల తో నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ముందుగా ఉదయం 6 గంటల నుండి నిత్యఅర్చన, విగ్రహ యంత్రపూజ, రత్నవ్యాసం, తరువాత ఉదయం 11-11 గంటలకు విగ్రహప్రతిష్ట, శిఖరప్రతిష్ట, గోపూజ, గోదర్శనం, దిష్టి కుంభం, కలవ్యాసం, అంగన్యాసం, విగ్రహకలావాహనం, పూర్ణాహుతి, విగ్రహదర్శన పూజలను ఘనంగా నిర్వహించారు.

ప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు..

శ్రీకోదండ రామాలయం విగ్రహ ప్రతిష్ఠ పూజల్లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొని శ్రీసీతారామలక్ష్మణ సమేత ఆంజనేయ స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వి.వెంకటరమణ, వైఎస్సార్సీపీ మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, గ్రామ సర్పంచ్ దేవాపురపు మీనా, గ్రామ పెద్దలు టి.సాంబరాజు, నాయకులు పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, బి.మురళీ మోహన్ రాజు, దేవాపురపు దేముడు, వెంకటరావు, బుగత వెంకటేశ్వరరావుతో పాటు పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి సీతారాముల స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కాగా ఈ ప్రతిష్ఠ పూజల్లో భాగంగా ఉదయం 8గంటలకు ముషిడిపల్లి మహిళా ట్రూప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాట కార్యక్రమం అలరించింది.

పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలి

డిఐఒ డాక్టర్ జగన్మోహనరావు

విశాలాంధ్ర-మక్కువ: మక్కువ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో(పీహెచ్సిల్లో) సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన శంబర,మక్కువ పిహెచ్సి లను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో ప్రసవాలు ఏ మేరకు జరుగుతున్నాయి వాటి నిర్వహణ రికార్డులు పరిశీలించారు. ప్రసూతి గదులను(లేబర్ రూమ్) పరిశీలించి డెలివరీ సమయంలో ఉపయోగిస్తున్న పరికరాలు, అత్యవసర మందులు, ఆక్సిజన్ సదుపాయం వాటి నిర్వహణ తదితర అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. బేబీ వార్మర్ పనితీరును పరిశీలించారు.నెలవారీ పిహెచ్సి లో జరుగుతున్న సాధారణ ప్రసవాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా గ్రామాల్లో ఆసుపత్రి సాధారణ ప్రసవాలపై అవగాహన కల్పించి పి హెచ్ ల్లో డెలివరీ అయ్యేలా వైద్య సిబ్బంది తగు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా నూతన పి హెచ్సి భవనాల నిర్మాణ దశ, ప్రక్రియపై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణాలు పూర్తయితే మరింత మెరుగైన సేవలు అందించవచ్చని, ముఖ్యంగా పిహెచ్సి ప్రసవాలు ఎక్కువగా జరిగేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా వ్యాక్సిన్ నిల్వలు, మందులు, ల్యాబ్ తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ జ్వరాలకు గుర్తిస్తే వెంటనే చికిత్స అందజేసి, క్షేత్ర స్థాయిలో నివారణ చర్యలు చేపట్టాలని సిబ్బంది కి సూచించారు. పిహెచ్సి కి వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి వారి అనారోగ్య సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జి.హరికృష్ణ, ఎమ్ వి.కిరణ్ కుమార్, సూపర్ వైజర్ సరస్వతి, వెంకటరత్నం, వైద్య సిబ్బంది ఉన్నారు.

వ్యాపార సముదాయాలకు పాక్షిక మరమ్మతులతో మరింతగా ప్రజా వినియోగంలోకి...

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : చిన్న, మధ్య తరహా పట్టణాల సమగ్ర అభివృద్ధి వ్యాపార సముదాయ భవనానికి పాక్షిక మరమ్మతులు చేపట్టి మరింతగా ప్రజా వినియోగంలోకి తీసుకురానున్నట్లు కమిషనర్ ఆర్ శ్రీరాముల నాయుడు వెల్లడించారు. ఈ మేరకు శనివారం నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఉన్న ఐడీఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ ను ఆయన నిశితంగా పరిశీలించారు. ఈమధ్య వ్యాపార సముదాయ భవనం దక్షిణ భాగంలో చిన్నపాటి గోడ కూలింది. దీంతో వ్యాపారస్తుల అభ్యర్థన మేరకు తక్షణ మరమ్మతులు చేపట్టేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్, ఇతర అధికారులతో కలిసి కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు వ్యాపార సముదాయం పై అంతస్తు ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం స్లాబు పనులు పూర్తి స్థాయిలో చేపట్టేందుకు నిర్ణయించారు. ఈ మేరకు అవసరమైన అంచనా వ్యయం సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర నడిబొడ్డులో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వ్యాపార సముదాయం ఏర్పాటు కావడం వల్ల ఎంతోమందికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. అటు వ్యాపారస్తులకు, ఇటు ప్రజలకు లావాదేవీలకు అనుకూలంగా ఉందన్నారు. ఇదే పరిస్థితిలో వ్యాపార సముదాయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి మరింతగా ప్రజలకు చేరువయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. రెవెన్యూ, హెల్త్ కమిటీ సభ్యులతో సమన్వయ కమిటీని ఏర్పాటు చేసి ఐడియస్ ఎంటి కాంప్లెక్స్ భవిష్యత్తు కార్యాచరణ పై సమాలోచనలు జరిపే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తద్వారా కమిటీ ఇచ్చిన సూచనలు సలహాలతో భవన సముదాయాన్ని ఆధునీకరించేందుకు యోచిస్తున్నామన్నారు. సమన్వయ కమిటీ నిర్ణయాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకురానున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, ఈఈ కే. శ్రీనివాసరావు, డిఈలు తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడం అందరి బాధ్యత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సామాజిక బాధ్యతగా పలు సంస్థలు పేదలకు నిత్యావసర సరకులు పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, వైఎస్సార్సీపీ యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర కౌశిక్ అన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద జేసీఐ విశాఖ జోన్, నెస్లే సౌజన్యంతో శనివారం రింగురోడ్డులో 450 మంది పేదలకు నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఈ సంస్థ వారు ఏటా సి.ఎస్.ఆర్ యాక్టివిటీ కింద సుమారు రూ.1.50 కోట్ల వరకూ ఖర్చు చేస్తున్నారని చెప్పారు. శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి సూచనల మేరకు ప్రస్తుతం ఇక్కడ పేదలకు సరుకులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. విజయనగరం ప్రజల పట్ల ఇటువంటి ఆదరాభిమానాలు చూపుతున్న సంస్థలకు కృతజ్ఞతలు తెలియజేశారు. జేసీఐ విశాఖ జోన్ ప్రెసిడెంట్ అమరేష్ మాట్లాడుతూ సుమారు 450 మందికి ఒక్కొక్కటీ రూ.1,200 విలువ గల నిత్యావసర సరకుల కిట్లను అందజేశామన్నారు. ఇందులో బియ్యం, పప్పులు, నూనె వంటి ఇతర వంట సామగ్రి ఉన్నాయని చెప్పారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేసీఐ, నెస్లే సంస్థల ప్రతినిధులు హర్షవర్దన్, మతివన్నన్, శ్రావణ్ కుమార్ సింగ్, రామ సూర్యన్, వైఎస్సార్సీపీ నాయకులు కృష్ణారెడ్డి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కుక్కల నిర్మూలనకు చర్యలేవి?

భయాందోళనలో ప్రజలు



విశాలాంధ్ర-మెరకముడిదాం: మెరక ముడిదాం మండలంలో చాలా గ్రామాల్లో కుక్కలు అధిక సంఖ్యలో విచ్చలవిడిగా సంచరిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవటం ప్రజలు నుండి తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మెరక ముడిదాం, గర్భాం, చినబంటుపల్లి, బుధరాయవలస, బైరీపురం, సోమలింగాపురం బాడాం తదితర గ్రామాల్లో కుక్కలు అధిక సంఖ్యలో సంచరించటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ప్రధాన కూడలిలో గుంపులు గుంపులు గా సంచరిస్తూ జనాలుపై మేక పిల్లలు గొర్రె పిల్లలపై దాడులకు పాల్పడుతున్నాయి. ముఖ్యంగా చిన్నారులు దాడులకు పాల్పడటం చిన్నారులును బయట ప్రాంతంలో తిరగలేని పరిస్థితి ఏర్పడు తుంది. పిల్లలు తల్లితండ్రులు కు నిత్యం భయం భయంతో చిన్నారులును చూసు కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవలే జి మర్రివలస గ్రామంలో ఇద్దరు చిన్నార్లు కుక్కలు దాడి చేసిన విషయం తెలిసిందే. కొన్ని సంవత్సరాలు క్రితం ఆయా పంచాయతీ అధికారులు కుక్కలు నిర్మూలనకు చర్యలు చేపట్టారు. ఇప్పుడు అటువంటి చర్యలు ఏ పంచాయతీల్లో కనిపించలేదు. దీంతో పంచాయతీల్లో విపరీతంగా కుక్కలు పెరుగుపోయాయి. అయినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టక పోవటం పలువురు నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. కుక్కలు నిర్మూలనకు చర్యలు చేపట్టని పరిస్థితి ల్లో భవిష్యత్ లో చాలా దాడులు జరిగే పరిస్థితి ఉంటుంది. చాలా దారుణంగా కుక్కలు సంచరిస్తున్నా అధికారులు కు చీమకుట్టినట్లుగా అనిపించక పోవటం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కుక్కలు నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

108లో ప్రసవించిన గిరిజన మహిళ

తల్లీబిడ్డ క్షేమం, ఎస్.కోటలోని సీహెచ్సీకి తరలింపు

విశాలాంధ్ర - శృంగవరపు కోట : శృంగవరపుకోట మండలం రాజీపేట గ్రామం సమీపంలో 108 వాహన సిబ్బంది వైద్యుల సూచనలు మేరకు చేసిన సపర్యలతో అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, గంగవరం గ్రామానికి చెందిన అర్జుపు సుఖరమ్మ అనే నెలలు నిండిన గిరిజన గర్భిణీ పండంటి మగ బిడ్డను శనివారం మధ్యాహ్నం ప్రసవించింది. ఎస్.కోట 108 వాహన సిబ్బంది పైలట్ మూర్తి తెలిపిన వివరాలు ప్రకారం..మధ్యాహ్నం 1.05 నిమిషాలకు నెలలు నిండిన గర్భిణి సుఖరమ్మ పురిటి నొప్పులతో బాధపడుతున్నట్టు సమాచారం రాగా వెంటనే అనంతగిరి మండలం, గంగవరం గ్రామం చేరుకుని ఆమెను108 వాహనంలో ఎస్.కోట సీహెచ్సీకి తీసుకుని వస్తుండగా ఆమెకు ప్రసవ నొప్పులు మరింత ఎక్కువ కావడంతో ఎస్.కోట మండలం, రాజీపేట రోడ్డు పక్కన వాహనం నిలిపి పైలట్ మూర్తి, టెక్నీషియన్ సత్యరావులు చాలా చాకచక్యంగా డెలివరి చేసి తల్లి బిడ్డలను క్షేమంగా ఎస్ కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఆసుపత్రిలో డాక్టర్ ఉదయకుమార్ చూసి ప్రథమ చికిత్స అందించి తల్లిబిడ్డ ఆరోగ్యంగా వున్నారని 108 సిబ్బంది సేవలను కొనియాడారు. కాగా సుఖరమ్మకు రెండవ కాన్పు అని, బేబి బయటకు వచ్చి మెడకు పేగు చుట్టుకుని ఉండటం గమనించిన టెక్నీషియన్ సత్యారావు, మూర్తి చాకచక్యంగా వ్యవహరించి సుఖ ప్రసవం జరిగేలా చేయడం పట్ల వైద్యులు, సిబ్బంది అభినందించారు.

బోగస్ ఎస్టి కుల ధ్రువపత్రాలపై విచారణ వేగవంతం

ఐటిడిఎ పీవో కల్పనకుమారి

విశాలాంధ్ర - సీతంపేట: బోగస్ ఎస్టీ కుల ధృవీ కరణ పత్రాలపై విచారణను వేగ వంతం చేస్తామని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. శనివారం బోగస్ ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలపై వచ్చిన ఫిర్యాదులపై బిఎల్ఎస్‌సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిర్యాదులు ఎదుర్కొంటున్న వారి కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యార్హత ధ్రువపత్రాలను పరిశీలించారు. ఫిర్యాదు చేసిన వారి వద్ద ఉన్న ధ్రువపత్రాలను కూడా పరిశీలించారు. 3 కేసులకు సంబంధించి శనివారం విచారణ చేపట్టారు. మరిన్ని ఆధారాలు తీసుకురావాలని ఇరువర్గాలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీడీ శ్రీనివాసరావు, సూపరింటెంట్ దేశ్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జయహో భారత్ ...

విశాలాంధ్ర - విజయ నగరం టౌన్ : పట్టణంలో కామాక్షి నగర్ వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో శనివారం స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా జయహెూ భారత్ జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షక అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ యందరో మహనీయులు త్యాగ ఫలంతో మనం స్వాతంత్ర్యాని పొందామని ఎందరో శాస్త్రవేత్తలు కృషి ఫలితాంగ మన దేశం యొక్క గొప్పతనం ప్రపంచంలో నలుదిశలా వ్యాప్తి చెందిందని,దానికి ఉదాహ రణగా చంద్రయాన్-3 ని చెప్పుకోవచ్చు అన్నారు. ఈ సందర్భంగా దేశ నాయకులును, శాస్త్రవేత్తలను అభినందిచారు. విద్యార్థులు దేశ నాయకుల వేషధారణ వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతి, పాఠశాల డీన్ జామి చిన్న, త్రినాథ నాయుడు , ఉపాధ్యాయిని, ఉపాద్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన ఓటర్ల జాబితా పరిశీలన

విశాలాంధ్ర-రేగిడి : ఓటరు జాబితాలో ఎఫ్ 7 ద్వారా తొలగించిన ఓటర్ల జాబితాను మెప్మా పిడి బి. సుధాకర్రావు పరిశీలించారు. రేగిడిలో తహసిల్దార్ కళ్యాట్ చక్రవర్తితో కలసి ఓటర్ జాబితాను పరిశీలించారు. బి ఎల్ వో లు 2022నఎఫ్ 7 ద్వారా తొలగించిన ఓటర్ లను పిఎస్ ల వారీగా తయారు చేసిన ఫైల్ జాబితాలో తనిఖీ చేశారు. సచివాలయంలో బీఎల్ఓలు తొలగించిన ఓటర్ల వివరాలను తీసుకొని తయారు చేసిన రిజిస్టర్ తో సరిపోల్చి సంతృప్తి వ్యక్తం చేశారు.

మహిళలు శక్తిగా మారి వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు మార్చాలి

నెల్లిమర్ల నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి

విశాలాంధ్ర-భోగాపురం: మహిళలు శక్తి గా మారి వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు మార్చాలి అని జనసెన నెల్లిమర్ల నియోజకవర్గ నాయకురాలు లోకం మాధవి అన్నారు. మిరకిల్ కళాశాలలో లోకం మాధవి ఆధ్వర్యంలో "మహిళా శక్తి" కార్యక్రమం శనివారం వీరామహిళల నడుమ అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం నలమూలల నుండి పెద్ద ఎత్తున వీర మహిళలు హాజరయ్యారు. మహిళా జనసేన నేతలు కిరణ్ ప్రసాద్, త్రివేణి, తుమ్మి లక్ష్మి రాజ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో లోకం మాధవి మాట్లాడుతూ మహిళలు పెద్ద ఎత్తున రాజకీయాలలోనికి రావాల్సిన అవసరం ఉందన్నారు. వై సీ పీ ప్రభుత్వం వచ్చాక ఎన్నో సమస్యలు వచ్చాయని వైద్య, వ్యాపార, చిన్న తరహా పరిశ్రమ ఇలా చాలా రంగాలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని ఆరోపించారు. ఈ సమస్యలన్నీ పోయి ప్రజా రంజక పాలన చేస్తే జనసేన ప్రభుత్వం రావాలి అంటే ఒక ఓటుతోనే మహిళలందరూ సమాధానం చెప్పాలని తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టి అన్ని రం గాలలో మహిళల ప్రాముఖ్య తను చాటి చెప్పిన మాధవికి వీర మహిళ లు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియ జేశారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు

విశాలాంధ్ర - నెల్లిమర్ల: ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ వి శ్రీనివాసరావు అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా నెల్లిమర్ల నగర పంచా యతీ పరిధి జరజాపు పేట జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పునాదులు స్థాయిలో ఉన్న ఇళ్లను తక్షణమే నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ మురళీ మోహన్, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, ఎఇ పవన్ కుమార్, మేనేజర్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలి

బాల్యం చదువు కోసమే

జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ

విశాలాంధ్ర-మెంటాడ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుస్థిర అభివృద్ధి లక్ష్యా లకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని అందులో భాగంగా జిల్లాలో బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయాలని సామాజిక, పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ (ఎస్బీసీసీ) జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి.ఎ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ సూచనలతో శనివారం మెంటాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, రక్తహీనత, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు, కెరీర్ గైడెన్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల పేదరిక విషవలయంలో చిక్కుకొంటున్నారని, అనారోగ్యాలతో మరణాలు సంభవిస్తున్నాయని వివరించారు. ప్రతి ఒకరు బాల్యంలో బాగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు. ప్రతి ఒకరు బాల్య వి వా హా ల నిర్మూలనకు కృషి చేయాలన్నారు. కాగా, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 112 నంబరునకు సమాచారం అందించా లన్నారు. హీమోగ్లోబిన్ 12 శాతం కంటే తక్కువ ఉంటే రక్తహీనతగా గుర్తెరగాలన్నారు. ఈ సందర్భంగా-నా బాల్యం చదువు కోసం.. పెళ్లి కోసం కాదు- అనే గోడపత్రికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎం. సి హెచ్ అరుణ, వి. వరలక్ష్మి, ఇతర ఉపాధ్యాయులు, ఎం. ఎస్.కె. ఎ. పద్మ, ఎ ఎన్ ఎం సంతోషి కుమారి, అంగన్వాడీ వర్కర్లు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూ అధికారులతో తహశీల్దార్ డోల రాజేశ్వరరావు సమీక్ష

విశాలాంధ్ర-బొబ్బిలి: తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ డోల రాజేశ్వరరావు అధ్యక్షతన గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశములో తహశీల్దార్ డోల మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన హౌస్ టు హౌస్ వెరిఫికేషన్, పీఎం కిసాన్ పథకం నందు లబ్ధిదారులుగా నమోదైన రైతులు యొక్క ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేసే ప్రక్రియను చేపట్టడం, దీనివలన నిజమైన లబ్ధిదారులైన రైతులకు అదే విధంగా కౌలు రైతులకు రైతు భరోసా లభిస్తుందని తెలిపారు. రిసర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాల లోని అతుకుబడి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ ప్రి సర్వే ఇప్పుడు తాసిల్దార్ రెవెన్యూ పరిశీలకులు కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ సమావేశానికి వెళ్ళిన టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీలు

విశాలాంధ్ర-పార్వతీపురం: విజయవాడలో శనివారంనాడు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడులు, టీడీపి పోలిట్ బ్యూరోలు, రాష్ట్ర టీడీపీలో కీలక నేతలతో జరిగిన బాబుష్యూరిటిబిభవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పార్వతీపురం టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీశ్ లు హాజరయ్యారు. పార్టీ బలోపేతం, రానున్న సాధారణ ఎన్నికలను సమాయత్తం కావడం,యువగలం, బిసిలకు రక్షణ, మహిళశక్తి తదితర అంశాలపై చర్చించారని తెలిపారు.నియోజకవర్గంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై పెద్ద ఎత్తున దృష్టి సారించాలని సూచించారన్నారు..

బీసీ సెల్ ఉపాధ్యక్షులు అప్పారావు మాస్టారు ఆర్థిక సహకారంతో అన్న క్యాంటీన్లో భోజనాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట :శృంగవరపుకోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ఆదేశాల మేరకు కొత్తవలస తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షములో 24వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా శనివారం మధ్యాహ్నం వచ్చిన 400 మంది పేదలకు టీడీపీ విశాఖ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టారు ఆర్థిక సహకారంతో కీ.శే.బొబ్బిలి శశిరేఖమ్మలి పేరుమీద ఉచితంగా బిర్యానీ, భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అప్పారావు మాస్టారు, వారి కుటుంబసభ్యులు, కొత్తవలస మండలం టీడీపీ నాయకులు, కార్యకర్తలు భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటరమణ (శ్రీను), టిడిపి రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, అమరపల్లి శ్రీను, శేఖర్, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఉపాధ్యక్షులు సరిపల్లి రామకృష్ణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి చెక్కా కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కోనదం మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), ఐటీడిపి నియోజకవర్గ కార్యదర్శి అనకాపల్లి చెల్లయ్య, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు వాకడ బాల ఈశ్వర్ భరత్ (బాలు), విశాఖ టీడీపీ పార్లమెంటరీ గవర సాధికార సమితి సభ్యులు శిలపరశెట్టి అయ్యప్ప శేఖర్, యువత ఎస్.టి.ఆర్, పెదగాడ రాజు, పండు, బడిగంట రవీంద్ర, హైటెక్ సురేష్, గనివాడ బంగారునాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు. ..

సీడీ సుధాకర్ దృష్టికి ఓటర్ల జాబితా

విశాలాంధ్ర-తెర్లాం : ఓటర్ల జాబితా అస్తవ్యస్తంగా ఉందని విలేఖర్లు పీడీ సుధాకర్ దృష్టికి తీసుకెళ్లగా వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని తహశీల్దార్ ఐజాక్ ను ఆయన ఆదేశించారు.అంతే కాకుండా మండలంలో మెట్ట మగ్గూరు,ఓని మగ్గూరు గ్రామాలు లో రెండు బూత్ లు41,42లో ఓటర్ల వరుస క్రమంలో లేవని,ఓటర్ల జాబితా అంతా అస్తవ్యస్తంగా ఉందని, ఇక్కడ 41బూత్ లో ఉన్న ఓటర్లు,42, బూతు లో, 42 బూత్ లో వుండవలసిన ఓటర్లు 41 లో ఉండి జాబితా అంతా అస్తవ్యస్తంగా ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వాటిని ఏ బూత్ లో ఉన్న ఓటర్లను, ఆ బూత్ లో చేర్చేట టు చూడాలని ఆయన తహ శీల్దార్ ఐజాక్,ప్రత్యేక ఎన్నికల డీటీ ప్రకాష్ ను ఆదేశించారు.

మల్లంపేటలో పిహెచ్సి మంజూరీ చేయాలి

మున్సిపల్ చైర్మన్ మురళి, కమిషనర్లకు వినతి

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం మల్లంపేట గ్రామంలో ఆనుకొని వున్న నాలుగు వార్డులు,15 గిరిజన గ్రామాలు, జగనన్న లే అవుట్ ఇల్లు,2500 ప్రభుత్వ టిట్ కో ఇల్లు కలిసి 15 వేల జనాభాకు అవసరమైన ఆరోగ్యం , తాగునీటి కోసం, మల్లంపేటలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, మంచినీటి పంపింగ్ రిజర్వాయర్ నిర్మాణం, స్మశాన వాటిక నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మల్లంపేట పరిధిలో వున్న ముగ్గురు కౌన్సిలర్లు కొర్లపు రామారావు, తెంటు పార్వతి, కళ్యంపూడి లక్ష్మి, ఆయా గ్రామాల ప్రజలు కలిసి శనివారం మున్సిపల్ చైర్మన్ సావు మురళి, కమిషనర్లకు వినతి పత్రం అందజేశారు. తమ మల్లంపేట గ్రామం నుంచి పై గ్రామాలు, ప్రభుత్వ జగనన్న, టిట్ కో ఇల్లు సముదాయాలకు వెళ్లేందుకు బొబ్బిలి రైల్వే గేటు సమస్యవలన రవాణా సౌకర్యంలేక బొబ్బిలి పట్టణానికి సకాలంలో వైద్యం కోసం వెళ్లలేక పోతున్నారు.కావున ఈ ప్రజలందరి ఆరోగ్యం నిమిత్తం మల్లంపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (%జూప్రఎ%)ప్రభుత్వం మంజూరీ కోసం మున్సిపల్ తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని మున్సిపాలిటీ చైర్మన్ మురళి ని వారు కోరారు. తమ మల్లంపేటతో సహా పై గ్రామాలలో తాగునీటి సమస్య అధికంగా వున్నదని దీని పరిస్కారం నిమత్తం మల్లంపేట గ్రామంలో మంచినీటి పంపింగ్ రిజర్వాయర్ నిర్మాణాన్ని మున్సిపాలిటీ నిర్మించాలని, పట్టం లోని ఆరు వార్డులకు అవసరంగా సాగుతున్న మల్లంపేట స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేక దహన సంస్కార కార్యక్రమాలకు దీనిపరిది ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ తక్షణం స్పందించి ఈ స్మశాన వాటికి అభివృద్ధికి నిధులు మంజూరీ చేయాలని వారు కోరారు. వీటిపై మున్సిపల్ చైర్మన్ మురళి స్పందిస్తూ ఈ మూడు సమస్యలను మున్సిపల్ అజండాలో పెట్టి ఆమోధించి మంచినీటి రిజర్వాయర్, స్మశాన వాటిక కోసం మున్సిపల్ పరిధిలో మంజూరీ చేస్తామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరీ కోసం రాష్ట్ర ప్రభుత్వా నికి మున్సిపల్ ఆమోద తీర్మానం పంపిస్తామని హామీ ఇచ్చారని ఆ ముగ్గురు కౌన్సిలర్లు తెలిపారు.

లచ్చయ్యపేటలో నేడు స్వామిదయానంద సరస్వతి జయంతి కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలోగల ఎయిమ్ ఫర్సేవ ఆశ్రమంలో ఆదివారం స్వామి దయానంద సరస్వతి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగాగుడివాడ శ్రీవిద్యాపీఠం పీఠాధిపతి స్వామి స్థైర్యానంద సరస్వతి హాజరు కానున్నారని తెలిపారు.ప్రత్యేక అతిథులుగా రౌతు రామమూర్తి, కొత్త అప్పారావు, చింత శారద, బాబు పాలూరులు కూడా హాజరవుతారని తెలిపారు. వారితోపాటు సేవాసంస్థ కమిటీ సభ్యులైన ఎన్ శ్రీనివాస్,డాక్టర్ అప్పారావు, కొత్తా రవికుమార్ , పుల్లెల శ్రీనివాసరావు, సాల అశోక్, గోన ప్రసాద్, టి.గురునాథరావు , మర్రాపు లీలా మోహన్, పి .నాగమణి, జామి రమాదేవి , హాస్టల్ మేనేజరు నల్లాసురేష్ కుమార్ , భవన దాత డాక్టర్ రౌతు సింహాచలంలు హాజరవుతారని తెలిపారు.

గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో కుసుమూరు సచివాలయ పరిధిలో గల అంట్లవార,లింగాపురం గ్రామాల్లో 2వ రోజు శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. ఆయన వెంట శంబంగి వేణుగోపాలనాయుడు,ఎంపీపీ, జడ్పీటీసీ,ఏఎంసీ చైర్మన్,సర్పంచులు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నాయకుని పార్థివ దేహానికి ఘన నివాళులు

విశాలాంధ్ర-తెర్లాం: తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు కూడా పార్టీకి విధేయతగా ఉంటూ ప్రజలకు సేవలందించిన సీనియర్ నాయకులు తెర్లాం మండలంలో గల లోచర్ల గ్రామ వాస్తవ్యులు క్రీర్తిశేషులు మర్రాపు తమ్మినాయుడు అకాల మరణం చెందడంతో శనివారం వారి పార్థివ దేహాన్ని టీడీపీ నాయకులు పలువురు సందర్శించి నివాళులు అర్పిస్తూ స్వర్గస్తులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబామెట్ట గర్ల్స్ హైస్కూల్ ను తనిఖీ చేసిన డీఈవో

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో బాబా మెట్ట వద్ద ఉన్న గర్ల్స్ హైస్కూల్లో శనివారం డీఈవో లింగేశ్వర్ రెడ్డి ఆకస్మిత తనిఖీ నిర్వహించారు ముందుగా మండల విద్యాశాఖ కార్యాలయం వెళ్లి వాలంటరీ చేసే విద్యా సర్వే రివ్యూ నిర్వహించారు. అనంతరం గర్ల్స్ హై స్కూల్ కి వెళ్లి మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న తీరును పరిశీలించారు. పాఠశాల విద్యార్థులతో ట్యాబులు వాడకంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో లింగేశ్వర రెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత ఫలితాలు సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ట్యాబులు వాడకంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ రాజు, ఎంఈఓ 2 సత్యవతి, ఇంచార్జ్ హెచ్ఎం వి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జ సువర్ణముఖి నదినుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను ఎస్సై నీలకంఠం పట్టుకొని కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.గ్రామంలోని నీలాటి రేవుకు ఉండే రహదారి పూర్తిగా ఇసుక ట్రాక్టర్లు తిరిగి గుమ్ములు ఏర్పడటంతో ఉన్నతాధికారులకు బూర్జకు చెందినవారు పిర్యాదు చేయడంతో సీతానగరం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు.

వైయస్సార్ బీమాను అందజేసిన మున్సిపల్ చైర్మెన్ వెంకట మురళి కృష్ణరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: కుటుంబంలో ప్రమాదవశాత్తు, ఆకస్మిక మరణం చెందిన పేద కుటుంబాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ బీమా అండగా ఉంటుందని మునిసిపల్ ఛైర్మెన్ సావు వెంకట మురళీకృష్ణ రావు అన్నారు. పట్టణం 10వ వార్డ్ గొల్లపల్లి లో బంది నాగమణి ఇటీవల కాలంలో దయాలిసిస్ వ్యాధి తో బాధపడుతూ మృతి చెందారు.వీరికి వైయస్సార్ బీమా పథకం ద్వారా లక్ష రూపాయలు మంజూరు కాగా ముందుగా దహన ఖర్చులకు గాను 10వేల రూపాయలు మరియు మిగిలిన తొంబై వేల రూపాయలు వారి ఖాతా జమ చేయటం జరుగుతుందని. మున్సిపల్ ఛైర్మెన్ సావు వెంకట మురళి కృష్ణ రావు చేతులు మీదుగా మృతురాలు భర్తకు 10 వేల రూపాయలును ముందుగా అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమలాంటి పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా నిలిచినందుకు జీవితాంతం ఋణ పడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ కాకల గోవిందమ్మ , వైసిపి నాయకులు తుట్ట తిరుపతి మరియు సచివాలయం వెల్ఫేర్ సెక్రెటరీ, వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ, వార్డ్ ఉమెన్ ప్రొటెక్షన్ సెక్రెటరీ, ప్లానింగ్ సెక్రటరీ మరియు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడివరంలో కుటుంబ వైద్య శిబిరం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతానగరం పి హెచ్ సి పరిధిలోని గుమ్మడి వరంగ్రామంలో శనివారంనాడు కుటుంబ వైద్యశిబిరంను వైద్యులు ఉషారాణి ఆద్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో పలువురుకి తనిఖీలు నిర్వహించి మందులు అందజేసారు. పలువురుకి షుగర్, బ్లడ్ తనిఖీలు నిర్వహించారు.వాతావరణంలో మార్పులు ఏర్పడినందున ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, 104సిబ్బంది, ఆశా కార్యకర్త పాల్గొన్నారు

సీఎం సహాయ నిధి అందజేత

విశాలాంధ్ర-పాలకొండ: నగర పంచాయితీ పరిధి, 16వ వార్డ్ పరిధిలో గల పల్లవీధి కి చెందిన కుదిగాన ధనుంజయ గత మే నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన భార్య పల్లా మహాలక్ష్మి కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన మొత్తము రూ.లక్ష రూపాయిలు చెక్కును, శనివారం శాసన సభ్యులు, విశ్వాసరాయి కళావతి, పాలకొండ పట్టణంలో అందజేశారు. పల్లా మహాలక్ష్మి వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ, శాసన సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వారితో పాటు పట్టణ కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, కడగల రమణ, బాసురు కాంతారావు, వైఎస్ఆర్సీపీ నాయకులు నీలాపు శ్రీనివాసరావు, కోడెం విజయకుమార్, గణపతిరావు, తైలాపు సూర్యారావు, సత్యనారాయణ, టేకు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరుపులు, దిండులు వితరణ

విశాలాంధ్ర-కొత్తవలస: మండల కేంద్రంలో గల చైతన్య బదిరిల మానసిక వికలాంగుల పాఠశాలలో శనివారం దివ్యాంగులకు దేవాన్ష్ హెల్పింగ్ హాండ్స్ వారి ఆర్థిక సహాయంతో పదివేల రూపాయలు విలువ గల పరుపులు, దిండులు వితరణ చేశారు. వేపాడ మండలం అంకా జోష్యల పాలెం గ్రామానికి చెందిన వేచలపు దుష్యంత్, వినితల ఆర్థిక సాయంతో ఈ పరుపులు దిండులను అందజేయడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ బోజంకి అప్పలనాయుడు తెలిపారు .దివ్యాంగుల అవసరాలను గుర్తించి ఈ వితరణ చేసినందుకు దేవాన్ష్ హెల్పింగ్ హాండ్స్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ హ్యాండ్స్ సంస్థ అధినేత వినిత మాట్లాడుతూ మానసిక వికలాంగులకు సేవ చేయడం చాలా అదృష్టమని కొనియాడారు .చైతన్య బదిరల ఇన్స్టిట్యూట్ యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. 1996 నుండి దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు సంస్థ చైర్మన్ ,ఫౌండర్ బోజంకి సన్యాసిరావు పేర్కొన్నారు. బదిరల మానసిక వికలాంగుల పాఠశాల చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి హెల్పింగ్ హాండ్స్ ఫౌండర్ వినిత ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్ బోజంకి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-చీపురుపల్లి : శ్రీ దుర్గా మల్లేశ్వర సేవ ట్రస్ట్ అధ్యక్షులు ముళ్ళు రమణ నివాసం వద్ద శనివారం చీపురుపల్లి పట్టణంలో ఉన్న రుంకాన వీధి ఏప్రిల్ 20న అగ్ని ప్రమాదానికి గురై నాలుగు కుటుంబాలు సమస్తం కోల్పోయారు. వారి ఇంటి నిర్మాణ సహాయార్థం 80 సిమెంట్ బస్తాలకు గాను 28వేల నగదును శ్రీ దుర్గా మల్లేశ్వర సేవాట్రస్ట్ వ్యవస్థాపకులు, బీ.సీ సెల్ అధ్యక్షులు ముళ్ళు రమణ వారి శ్రీమతి కుమారం ప్రెసిడెంట్ ముళ్ళు రమాదేవి అందజేశారు. అనంతరం ఈ నాలుగు కుటుంబాలు విరాళంగా ఇచ్చిన ముళ్ళు రమణకి వారి కుటుంబానికి ఎంతోమంది పేదప్రజలకు సహాయ, సహకారార్థములు అందిస్తూ పేదలకు అండగా నిలుస్తున్న వీరికి ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ బాధితులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

శ్రీరాములు నాయుడుకి అభినందనలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అంబళ్ల శ్రీరాములు నాయుడుకి అభినందనలు వెల్లువగా వస్తున్నాయి. విజయనగరం శ్రీరాములు నాయుడు నివాసంలో శనివారం నెల్లిమర్ల మండల ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు దుశ్శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. శ్రీరాములు నాయుడుకి అభినందనలు తెలిపిన వారిలో నాయకులు సారిపల్లి గురునాథరావు, కంచరాపు రాము, రేవళ్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ, రేవళ్ల శ్రీనివాసరావు, తర్లాడ దుర్గారావు, చిరంజీవి మాస్టర్, అంబళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం సమరభేరిను జయప్రదం చేయండి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శంకరరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 4 వరకు జరగనున్న సీపీఎం సమరభేరిను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు కోరారు. సమరభేరి గోడపత్రికలను శనివారం సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ రంగసంస్థలలో ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరిగిపోతుందన్నారు. నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని, విద్యుత్ చార్జీలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 30,31న ప్రజల నుంచి సంతకాలు సేకరణ, సెప్టెంబర్ ఒకటిన సచివలయాలు వద్ద విద్యుత్ బిల్లులు దగ్ధం, 2న నిరుద్యోగ సమస్యపై పట్టణ, గ్రామాల్లో ప్రచారం, 3న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం, 4న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామన్నారు. సమర భేరిను జయప్రదం చేయాలని ప్రజలు, యువతను కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.గోపాలం, బాడంగి మండల కార్యదర్శి ఏ.సురేష్ , సీపీఎం సభ్యులు బి.యుగంధర్, బి.వెంకటరమణ, కె.కృష్ణ పాల్గొన్నారు.

ఇంటింటి ఓటరు సర్వే పక్కాగా జరగాలి

సబ్ కలెక్టర్ నురుల్ ఉమర్

విశాలాంధ్ర-కొమరాడ : కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న ఇంటింటి ఓటరు సర్వే అక్కగా నిర్వహించాలని పాలకొండ సబ్ కలెక్టర్ నురుల్ ఉమర్ అన్నారు. శనివారం మండలంలోని దుగ్గి కొమరాడ గుమడ గ్రామాల్లో గల పోలింగ్ బూతులలో చేపడుతున్న సర్వేను పరిశీలించారు. ప్రభుత్వ ఓటరు పునరుచ్చన కార్యక్రమంలో భాగంగా వాటర్ జాబితా సరి చేసేందుకు సర్వే చేపడుతుందన్నారు. ఇప్పటికే మృతి చెందిన ఓటర్లను అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో పాటు తీర్మానాలతో ఓటర్ జాబితా నుండి తొలగించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే వలసలకు వెళ్లే వాటర్ ను కూడా పరిశీలించి మైగ్రేషన్ అయిన వారిని పూర్తిగా తొలగించేందుకు అవసరమైన తీర్మానాలు చేయాలని ఆదేశం చారు. అలాగే ఓటరు జాబితాలో తప్పులను సవరించేందుకు బిఎల్వోల ద్వారా ప్రక్రియ చేపడు తున్నామని తెలి పారు. 18 సంవత్సరాలు పూర్తయిన వారు ఓటరుగా నమోదు చేసేందుకు మంచి అవకాశం అన్నారు. కాబట్టి బూత్ లెవెల్ పరిధిలో గల 18 నిండిన యువతీ యువకులను వాటర్ జాబితాలో చేర్చే విధంగా బిఎల్వోలు కృషి చేయాలని అన్నారు. వాటర్ జాబితాలో భాగంగా ప్రత్యేక శ్రద్ధ వహించి జాగ్రత్తగా చేపట్టాలని అన్నారు. ఇంటింటి ఓటర్ సర్వే నిర్లక్ష్యం చేయకుండా సమర్థవంతంగా చేపట్టాలని అలసత్వం వహిస్తే సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ సిహెచ్ రాధాకృష్ణ, బిఎల్వోలు సిబ్బంది ఉన్నారు.

మదర్ థెరిసాను ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-సీతానగరం: మానవసేవయే పరమార్థంగా భావించి, యుగేస్లే వియాదేశం నుండి భారతదేశానికి తరలివచ్చి దీనుల, ఆపన్నులసేవలో తరించిన నిరాడంబర మానవతామూర్తి, నిస్వార్థపరురాలు, నిగర్వి సేవేప్రేమ-ప్రేమే- దైవమని చెప్పి ఆచరించి,ప్రార్థించే పెదాలకన్నా...సాయంచేసే చేతులేమిన్న అని నొక్కి వక్కాణించిన నోబెల్ శాంతిబహుమతి గ్రహీత, భారతరత్న మదర్ థెరిస్సా (ఆగ్నస్ గోన్షాబొజాక్షువు) 113 వ జయంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండలంలోని గెద్దలుప్పి కూడలి వద్ద గల కృషి విధ్యానికేతన్ విద్యాలయంలో కరస్పాండెంట్ డి. శ్రీనివాసరావు ఆద్వర్యంలో ఘనంగ జరిపారు.మదర్ థెరిసా యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు. మానవతా మూర్తి మదర్ థెరిస్సాను ఆదర్శవంతంగా తీసుకోవాలని కోరారు.

ఏకగ్రీవంగా మత్స్యకార సహకార సంఘం ఎన్నిక

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని బూర్జ శ్రీవేంకటేశ్వర స్వదేశీయ మత్స్యకార సహకార సంఘం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా గులకట్ల సింహాచలం, ఉపాధ్యక్షులుగా గొర్రెల ధనంజయ, పాలకవర్గ సభ్యులుగా సంకిలి అప్పయ్య, గుంట రాము, కోటిపల్లి శంకర రావు, గుగ్గిరాపు పకీరు, గునుపూరు గంగులు ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈ మత్స్యకార సహకార సంఘం పరిదిలో 276మంది ఓటర్లు ఉండగా 166మంది ఓటర్లు హాజరయ్యారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏఎస్ఐ కుమారస్వామి, పోలీస్ సిబ్బంది ప్రసాద్,రామకృష్ణ,సంపత్,నరేంద్రలు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

వన్టౌన్ సిఐ బి.వెంకటరావు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం పట్టణంలోని ఎస్.ఆర్.ఐ. కాలేజ్ విద్యార్థులతో వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు మమేకమై, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలను శనివారం వివరించారు., విద్యార్థుల బంగారు భవిష్యత్తును నాశనం చేసే మత్తు, మాదక ద్రవ్యాలు దూరంగా ఉండాలని విద్యార్థులను కోరారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వ్యక్తులు వాటి నుండి బయట పడలేక, విచక్షణ కోల్పోయి నేరాలకు పాల్పడుతూ, భవిష్యత్తు నాశనం చేసుకొంటూ, తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు, ఎస్ఐ ఎస్.భాస్కరరావు, ఎస్.ఆర్.ఐ. కాలేజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం మరియు గ్రామం నందు వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం నందు గల అర్చక క్వార్టర్స్ వద్ద శనివారం టి.అన్నపూర్ణ, సహాయ కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, విజయనగరం, పి.వి.లక్ష్మి, తనిఖీదారు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, విజయనగరం, ఇప్పిలి వెంకట నర్సమ్మ అధ్యక్షులు ఎంపీపీ చీపురుపల్లి, దంపతులు వలిరెడ్డీ శిరీష, జెడ్పీటీసీ సభ్యులు దంపతులు, మంగలిగిరి సుధారాణి, సర్పంచ్ దంపతులు, చీపురుపల్లి, వారి చేతులమీదుగా శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. కార్యక్రమములో బెల్లాన వంశీకృష్ణ, ఆలయ ధర్మకర్తలు వంకల కృష్ణ దంపతులు అద్దాల రవి ప్రసాద్ దంపతులు, బింగ కన కేశ్వర రావు దంపతులు కంది శ్రీరాములు, గంట్యాడ బుజ్జి దంపతులు, రేగిడి అప్పలనాయుడు దంపతులు, వార్డ్ నెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.